Publication : Vaartha

Region : Chennai

Date : Dec 09, 2010

'ఐ డిస్కవరీ స్కూల్ ఆఫ్ టుమారో' కార్యక్రమాలు

చెన్నై, డిసెంబర్ 7 ప్రభాతవార్త

విద్యారంగంలో ఉన్నత ప్రమాణాలను పాటించే విధంగా ఐ డిస్కవరీ స్కూల్ టుమారో పనిచేస్తున్నట్లు ఆ సంస్థ నిర్వాహకులు విద్యార్థులలో ప్రతిభా పాటవాలను పెంపొందించవచ్చని ఈ సంస్థ విశ్వసిస్తోంది. ఇటీవల న్యూ ఢిల్లీ, ముంబై, హైదరాబాదు, చెన్నైలలో ప్రత్యేక కార్యక్రమాలను ఏర్పాటు చేసింది. ఇందుకు ఇంటర్నెట్ వీడియో కాన్ఫరెన్సింగ్ పరిజ్ఞానాన్ని ఉపయోగించారు. ఎంఐటి స్లోయెన్ స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్‌కు చెందిన ప్రొఫెసర్ పీటర్ సెంజ్, హార్వర్డ్ యూనివర్శిటీకి చెందిన ప్రొఫెసర్ డేవిడ్ పెర్‌కిన్స్, ప్రముఖ రచయిత, ప్రోక్టర్ అండ్ గేంబుల్ మాజీ సిఇవో గురుచరణ్ దాస్ ఈ కార్యక్రమాలలో పాల్గొని ప్రత్యేక ప్రసంగాలు చేశారు.

ఇందులో విద్య, వ్యాపార రంగాలలో ప్రతిభావంతులయిన 50 మంది పాల్గొన్నారు. కార్యక్రమంలో డాక్టర్ ఎపిజె అబ్దుల్ కలాం సందేశం వినిపించారు. భారత ప్రజలు మేధాశక్తిని పెంపొందించుకుని అభివృద్ధి చెందాలని అన్నారు. ఐ డిస్కవరి హార్వర్డ్ కేంబ్రిడ్జ్ హార్వర్డ్ ఐఐఎం, ఐఏటికి చెందిన విద్యావేత్తలతో పనిచేస్తున్నట్లు తెలిపారు. ఇది 400 పాఠశాలలు కలిగివున్నట్లు తెలిపారు.